

శ్రీ పీపుల్స్ ఆర్టు ప్రొడక్షన్స్ వారి...
పల్లెటూరు
దర్శకత్వం... T. ప్రకాశరావు
సుందర్ పిక్చర్సు సర్క్యూట్ రిలీజ్

నటీనటకులు:

చంద్రం : N T. రామారావు
గణపతి : S. V. రంగారావు
సాంబయ్య: కోడూరు అచ్చయ్య
కొండయ్య : నాగభూషణం
శంకరం : రమణారెడ్డి
సుబ్బన్న : Ch. కుటుంబరావు
పిచ్చన్న : పెరుమాళ్లు
ప్లీడరు : మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
S. I. : R D. ప్రసాద్
డాక్టర్ : పాలడుగు సుబ్బారావు

సుగుణ : సావిత్రి
శాంత : టి. జి. కమలాదేవి
లలిత : పి. యల్. కృష్ణవేణి
పిచ్చమ్మ : శేషమాంబ
శేషమ్మ : కొమ్మూరి పద్మావతీదేవి
నాగులు : వసుంధర
అనసూయ : హేమలత
డాన్సు : తులసి

ఇంకా

నరసింహారావు, సూర్యం, పుండరీకాక్షయ్య,
మధుసూధనరావు, తమ్మారెడ్డి కృష్ణమూర్తి,
వేమూరి సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, శేషగిరిరావు,
ప్రభల కృష్ణమూర్తి, డాక్టరు బసవరాజు.
జమాలుద్దీన్, కృష్ణమూర్తి, హనుమంతరావు, సాలాన్,
రాధాకృష్ణమూర్తి, శ్రీమన్నారాయణ.

శ్రీ రామకృష్ణా ప్రింటింగువర్క్సు, విజయవాడ.

పల్లెటూరు.

★ కథా సంగ్రహము ★

నింగినంటు మంటలతో, బంగారవు పంటలతో, రంగు రంగు ముగ్గులతో, వింతవింత కాంతులతో, సంక్రాంతి పండుగ వస్తుంది. పల్లెటూరు యువకుల ముఖాల్లో ఆనందం తొణికిసలాడుతుంది. ఒకనూతనోత్సాహం పొంగిపొరలుతుంది. కోడి పందాలకూ, గొర్రెపందాలకూ స్వస్తిజెప్పి, యువకులు ఒక నూతనపంథా నవలంబిస్తారు. విజ్ఞానప్రదములైన వైజ్ఞానిక ప్రదర్శనలద్వారా గ్రామజీవితాన్ని ఆదర్శప్రాయంగా ప్రదర్శిస్తారు. "తెలుగోడా" లాంటి పాటలు, పొలాలనన్నీ హలాలదున్నీ" లాంటి నృత్యాలు ప్రజాహృదయాన్ని ఊగించివేస్తాయి.

కాని ఈనూతనభావాలు ఆ గ్రామానికి పెత్తందారైన గణపతికి గిట్టవు. యువకుల వైజ్ఞానిక ప్రదర్శనాలకు పోటీగా గణపతి ఒకహరికథ బెట్టిస్తాడు. కాని అది ఒకపాతచింతకాయ పచ్చడిలాగా తయారవుతుంది. అంతటితో గణపతి ఆగ్రహోదగ్రుడై యువకులకు నాయకుడుగా ఉన్న చంద్రాన్ని అణగగొట్టడానికి ఎత్తుమీద ఎత్తువేస్తాడు

ఈప్రయత్నంలో అగ్నికిగాలితోడైనట్లు గణపతికిశంకరం తోడవుతాడు. శంకరం గణపతిపినతల్లికొడుకు. వెలిగిఆరిపోయిన దీపం. మంచిమాటకారి పాచికవేయడంలో శకునికిమించినవాడు.

గణపతి తన ప్రజావ్యతిరేక చర్యలను కప్పిపుచ్చుకోడానికి పైకి పరమభక్తుడులాగా నటిస్తూ ఉంటాడు. చేసేయి శివపూజలు దూరేయి.................అన్నట్టు ఒకవైపు కొంగజపం చేస్తూనే కొండయ్య భార్య శాంతను (కొండయ్య, గణపతి నౌకరు) అమానుషంగా చెరబట్టడానికి ప్రయత్నిస్తాడు. కాని ఆసాధ్వీమణి ఆకిరాతుని బారినుంచి తప్పించుకొని తనశీలం కాపాడుకుంటుంది. అయినా ప్రభువు తల్చుకుంటే దెబ్బలకు కొదువా అన్నట్లు ఆమె కష్టాలు అంతటితో అంతంగావు. శంకరం మాటలు నమ్మి చంద్రానికీ శాంతకూ సంబంధం ఉందని కొండయ్య తనభార్యను ఇంటినుంచి గెంటివేస్తాడు.

చంద్రానికి శాంత మేనమామ కూతురు. తనమీద బడిన అపనింద ఏమిటో తెలియని కారణాన తలదాచుకోడానికి శాంత చంద్రంఇంటికే వెళ్లుతుంది. అంతటితో కొండయ్య అనుమానం మరింత బలపడుతుంది. శంకరం వేసినపాచిక పారింది. గణపతి రొట్టెవిరిగి నేతిలో బడ్డది.

గణపతి అట్టహాసానికి చంద్రం లొంగిపోయేమనిషి గాదు. న్యాయంకోసం నిలబడతాడు. కష్టాలన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొంటాడు. గ్రామ సౌభాగ్యంకోసం తన జీవితం అంకితం చేస్తాడు. యువకుల విజ్ఞానాభివృద్ధికి ఒక చిన్నగ్రంథాలయాన్ని స్థాపించి ఆంధ్రరాష్ట్రం, ఆహారసమస్య మొదలైన అనేక విషయాలపై యువకులను విజ్ఞానవంతులుగా తయారుచేస్తాడు. చంద్రం చిత్తశుద్ధినీ పరోపకార బుద్ధినీ చూచి సాంబయ్య కూతురు సుగుణ చంద్రాన్ని ప్రేమిస్తుంది.

సాంబయ్య ఒక మధ్యతరగతి రైతు, ఆగ్రామంలో ఒక పెద్దమనిషి, చంద్రానికీ గణపతికీ మధ్య జరిగే సంఘర్షణలో గణపతివైపే మొగ్గు జూపుతాడు. తన కూతురు సుగుణను గణపతికిచ్చి పెండ్లిచేయటానికి అంగీకరిస్తాడు. ఈ బొందిలో ఊపిరి ఉండగా" గణపతిలాంటి నీచుణ్ణి పెండ్లి జేసుకోనని సుగుణ ప్రతిజ్ఞ జేస్తుంది. నిన్న గొంతుపిసికి నూతిలోఅన్నా పారేస్తా గాని, కొండయ్య పెండ్లాన్ని తెచ్చి ఇంట్లో బెట్టుకొని కులుకుతూ ఉన్న ఆచంద్రింగాడికిచ్చి పెండ్లి జేయనని సాంబయ్య ఖండితంగా చెప్పేస్తాడు. ఈమాట శాంత చెవిలోబడి దుఃఖాన్ని భరించ లేక శాంత అర్ధరాత్రిపూట లేచి ఎక్కడికో వెళ్లిపోతుంది.

గణపతి ధాన్యం బ్లాక్ మార్కెట్ చేస్తూఉంటాడు. కొండయ్య, గణపతిని గుడ్డిగానమ్మి అతని మోసానికి గురియై చివరకు జైల్లో బడతాడు.

— జైలులోబడ్డ కొండయ్యగతి ఏమవుతుంది ?
— భర్తచేత తిరస్కృతియై సంఘంనుంచి బహిష్కృతురాలై ఇల్లువిడిచి వెళ్లిపోయిన శాంతకు మళ్లీ మోక్షం కలుగుతుందా ?
— ప్రగతి శక్తులకూ ప్రతీపశక్తులకూ ప్రతినిధులుగా ఉన్న చంద్రానికీ గణపతికీమధ్య జరిగే సంఘర్షణలో విజయలక్ష్మి ఎవరిని వరిస్తుంది ?
— పెండ్లి విషయంలో ఉత్తర దక్షిణ ధృవాలుగా ఉన్న సాంబయ్య సుగుణలలో చివరకెవరి పంతం నెగ్గుతుంది.

చూడండి తెరమీద.

★ పాటలు ★

కోరస్ – పాట 1

వచ్చిందోయ్ సంక్రాంతి, వచ్చెను నూతనకాంతి
ధింతకధిన, తకధిన, ధింతకధిన, తకధిన ॥వ॥
లేతమావి చిగురులతో
వగరెక్కిన గొంతుకతో
కొసరికూయు కోకిలతో ॥వ॥

వింత వింత కాంతులతో
సంతోషపు గంతులతో
వంతలు చింతలుదీరగ ॥వ॥
నింగినంటు మంటలతో
బంగారపు పంటలతో
రంగురంగు ముగ్గులతో ॥వ॥
అటుజూచిన గొబ్బిళ్లూ
ఇటుజూచిన హరిభజన
ఎటుజూచిన ఆనందం ఆనందం ॥వ॥
కోడెలతో దూడలతో
ఆడుచునూ పాడుచునూ
వేడుకమీరగ నేడే ॥వ॥
పల్లెటూరి పిల్లలకూ
తల్లులకూ తండ్రులకూ
చల్లని దీవెనలిడుతూ ॥వ॥



రచన

—సుంకర, వాసిరెడ్డి.

సుగుణ - లలిత

పాట 2

రాజు : రాజునురా, నేరాజునురా
నా సరసను నీవెవడవురా ॥రా॥

పేద : కూటికిలేని పేదనుబాబు
బాబూ ! కూటికిలేని పేదనుబాబు



రాజు : కూడులేని ఓగర్భదరిద్రుడ
నీడసోకినా పాపంరా
నీ నీడసోకినా పాపంరా
చినిగిపోయినా చింపిరిగుడ్డలు
చెమటకంపుతో తడిసినవళ్ళూ, ఛీ...పో...

పేద : నేకట్టినఇంట్లో ఉంటావా
పండించినధాన్యం తింటావా
నే నేసినబట్టలు కడతావా
మరినన్నే చివరకు తిడతావా
మరినన్నే చివరకు తిడతావా
బాబూ ! కూటికిలేని పేదనుబాబు.

రాజు : రాజునురా, నేరాజునురా
నాసరసను నీవెవడవురా
పేద : బూజుపట్టినా రాజువునీవు
పగిలిపోయినా గాజువునీవు
రాజు : (వచనము) ఆ మాటలకు రాజుగారు మండిపోయి.
(పద్యం) పొగరు నీ కన్నులకెగదట్టినది నీచ.
నగరువాకిటనిన్ను తలగొట్టి కట్టింతు,
కండకండగ జీల్చి గద్దలకు వేయింతు
పేద : (వచనము) భళీభళీ అప్పుడు పేదవాడేమంటున్నాడయా అంటే
పొదుగు కోసుకొని పాల్దాగితివా
మొదటికే మోసము వచ్చుసుమా
రైతులేనిదే రాజ్యమేలేదను
నీతివాక్యమును మరచితివా
ఛీ! దిగు, దిగు, దిగు, దిగుదిగిపో రాజా
పదవికి నీవికతగవూ
ఈపదవికి నీవికతగవూ

దిగిపో, దిగిపో —సుంకర,
పో, పో, దిగిపో. వాసిరెడ్డి.

కోరస్ – పాట 3

చేయెత్తి జైకొట్టు తెలుగోడా
గతమెంతో ఘనకీర్తిగలవోడా॥చే
వీరరక్తపుధార
వారపోసినసీమ
వెలనాడునీదెరా
పలనాడునీదెరా
బాలచంద్రుడుచూడ ఎవరోడోయ్
తాండ్రపాపయకూడ నీవోడోయ్
నాయకీ నాగమ్మ
మల్లమాంబా మొల్ల





మగువ మాంచాల
నీతోడబుట్టినవోళ్ళే
వీరవనితలుగన్న తల్లేరా
వీరమాతల జన్మభూమేరా
కల్లోలగౌతమీ
వెల్లువలకృష్ణమ్మ
తుంగాభద్రాతల్లి
పొంగి పారినచాలు
ధాన్యరాసులే పండుదేశానా
కూడు గుడ్డకు కొదువలేదోయీ
ముక్కోటిబలగమోయ్
ఒక్కటైమనముంటె
ఇరుగుపొరుగూలోన
ఊరు పేరుంటాది
తల్లి ఒక్కటెనీకు తెలుగోడా
సవతిబిడ్డలపోరు మనకేలా
పెనుగాలి వీచింది
అణగారి పోయింది
నట్టనడి సంద్రాన
నావ నిలువుండాది
చుక్కానిబట్టరా తెలుగోడా
నావ దరిజేర్చరా మొనగాడా ॥చే॥

—వి. శ్రీకృష్ణ.

కోరస్ - పాట 4

పొలాలనన్నీ హలాలదున్నీ
ఇలాతలంలో హేమంపిండగ
జగానికంతా సౌఖ్యంనిండగ
విరామమెరుగక పరిశ్రమించే

బలం ధరిత్రికి బలిగావించే
కర్షకవీరుల కాయంనిండా
కాలువగట్టే ఘర్మజలానికి
ధర్మజలానికి, ఘర్మజలానికి
ఖరీదు లేదోయ్ —

* * *

నరాలబిగువూ కరాలసత్తువ
వరాలవర్షం కురిపించాలని
గనిలో, వనిలో, కార్ఖానాలో
పరిశ్రమిస్తూ, పరిప్లవిస్తూ
ధనికస్వాముల దాస్యంచేసే
యంత్రభూతముల కోరలుతోమే
కార్మికధీరుల కన్నులనిండా
కణకణమండే, గలగలతొణికే
విలాపాగ్నులకు, విషాదాశ్రులకు
ఖరీదుగట్టే షరాబు లేడోయ్ —


* * *

నిరపరాధులై దురదృష్టంచే
చెరసాలలో చిక్కేవాళ్లు
లోహరాక్షసుల పదఘట్టనచే
కొనప్రాణంతో కుమిలేవాళ్లు
కష్టంచాలక కడుపుమంటచే
తెగించిసొమ్ములు కట్టేవాళ్లు
శ్రమనిష్ఫలమై జనినిష్ఠురమై
నూతులు, గోతులు వెదికేవాళ్ళు
అనేకులంతా
అభాగ్యులంతా
అనాథులంతా
అశాంతులంతా



తీర్ఘ శృతిలో
తీవ్రధ్వనితో
విప్లవశంఖం
వినిపిస్తారోయ్

శ్రీ శ్రీ



చంద్రం—పాట 5

ఆమనసులోన
ఆచూపులోన
పరుగులెత్తే మృదుల
భావనామాలికల
అర్థమేమిటో తెల్పుమా
ఆశయేమిటో చెప్పుమా
ఆనడతలోన
ఆనడకలోన
దొరలుఅనుమ సిగ్గు దొంతరలపైమొగ్గ
అంతరార్థము తెల్పుమా
ఆశయము వివరింపుమా
ఆకులుకులోన
ఆపలుకులోన
పెనవేసికొనియున్న దెలికిరాలేకున్న
తలపులేవో తెల్పుమా
వలపులేవో చెప్పుమా
ఆసొగసులోన
ఆనగవులోన
తొగరువాతెరగప్పి చిగురించుకోరికల
మరుగదేమిటో తెల్పుమా
తెరగదేమిటో చెప్పుమా
ఆహృదిలో
ఈమదిలో

కోనిపోటుమరించిన ప్రేమదిటవు గాపాడు
పరిమళించునే తెల్పుమా
ఫలితమిచ్చునె చెప్పుమా ॥ఆమనను॥

రచన :

—సుంకర, వాసిరెడ్డి.

బ్యాక్ గ్రౌండ్ - పాట 6

అమ్మా......సీతమ్మా !
ఆపదలపాలైతివా, అపనిందలకు గురియైతివా ఆ॥
అల్పుడేదోవాగెనని ని
న్నడవికంపెనె రామచంద్రుడు ॥అ॥

సతికి పతియే దైవసముడని
అతనితో కారడవులంబడి
వెతలనెన్నో బడినసాధ్విని
పతియె బైటకుగెంటివేసె॥ఆ
నీచుడైత్యునిపీచమణచీ
నీదుశీలము నిల్పుకొనినా
మానవతిరో మాటుబడి
పడరానిబాధలు పడితివమ్మా॥ఆ

—సుంకర, వాసిరెడ్డి.



సుగుణ - పాట 7

దేశ సేవకులహృదయం
నవనీతతుల్యమాహృదయం,
హృదయం ॥దే॥
సంఘంబునగలచెడుగులన్నిటిని
సరిజేయగకంకణముధరించిన॥దే
నిస్సహాయులౌ పరులపీడగని
నీరై ప్రాణములొసగెడి వీరులు
ప్రజాసేవయే పరమావిధిగా
పవలూ - రాత్రి - పలుబాములుబడు ॥దే॥

—సుంకర, వాసిరెడ్డి.

సుగుణ - పాట 8

ఆశ నిరాశైపోయినదీ
నాఆశ నిరాశైపోయినదీ ॥ఆ॥

నా కలలన్నీ కల్లలాయెనా
నాజీవితము ఇంతేనా, ఇంతేనా ॥ఆ॥

నాదుకోరికలు గాలిమేడలై కూలిపోవుటేనా
నోచిననోముల ఫలితమిదేనా ॥ఆ॥

కన్నతండ్రినే కాదనగలనా
ప్రియతమునే మదిమరచిపోదునా
కనబడదేదారి, కనబడదేదారి ॥ఆ॥

—సుంకర, వాసిరెడ్డి,

లలిత - పాట 9

కోరినదిస్తాడు
అన్నయ కోరినదిస్తాడు ॥కో॥
నాకోరిక తీరుస్తాడూ
అన్నయ కోరినదిస్తాడూ
పుద్దులుకురిసే పద్దుల మెడలో
మువ్వాలు గంటలు కట్టుకొని
బాడుగతోలిన డబ్బులతో
నాకోణీ కొని పెడతాడూ
పరికీణా కుట్టిస్తాడూ ॥కో॥
పెళ్ళికివచ్చిన పేరంటాళ్ళకు
కళ్ళుజిగేలని మెరవాలి
ఇవి ఎక్కడివని వదిన అడిగితే
అన్నయపేరే చెప్పాలీ
మా అన్నయపేరే చెప్పాలీ ॥కో॥



—సుంకర, వాసిరెడ్డి,

[illegible] - పాట 10

[illegible] ఈ సంక్రాంతికి ఎంత విభేదమో ॥ఆ॥
[illegible]రుగా, పుట్టకోకరుగా
[illegible] చింతలలో మునిగిపోతిరా ॥ఆ॥
చిరునవ్వులతో చిందులువేసే
హరిదాసునకూ కన్నీరా,
సీతాదేవినిమించు సతీమణి
లాఠీచోటుబడి కుములుటయా ॥ఆ॥
పరుల మేలు తన మేలని తలచే
నిరపరాధికి కష్టాలా
నేరమేమియు చేయకయే యిటు
కారాగృహమునకుండుటయా ॥ఆ॥
ఆడుచు పాడుచు మురిసేపిల్లలు
నేడీగతి విలపించుటయా
కలిమిలేములు కష్టసుఖాలు
కావడికుండలురా ॥ఆ॥

—సుంకర, వాసిరెడ్డి.

కోరస్ - పాట 11

ఆంధ్రుడా లేవరా
ఆంధ్రుడా బిగానలేవరా ॥ఆం॥
ఆంధ్రమాత వీరమాత
యనెడి పేరునిల్పరా ॥ఆం॥
శాంతిదూత, అన్నదాత
పల్లెటూరు రైతురా
జాతి గౌరవమ్మునిలుపు
సాటిలేని మేటిరా ॥ఆం॥
ఆంధ్రప్రజలు మూడుకోట్లు
ఐక్యమై ఎదిర్చినా
బంధములను త్రెంచి
విశాలాంధ్ర నిల్పగలమురా ॥ఆం॥

—సుంకర, వాసిరెడ్డి,